సంపుటి :02 సంచిక :228 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

ఆదివారం 08, నవంబర్ 2025

## విలువల గురించి మాట్లాడే నైతికత రేవంత్‌కు లేదు

- పీజేఆర్ కుమారుడికి ఎందుకు టికెట్ ఇవ్వలేదు..
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

05






## హిట్లర్ ఆఫీసర్...!

- కాటారంలో ఓ మండల స్థాయి అధికారి ఇష్టారాజ్యం
- పాలన గాలికి వదిలేసిన వైనం
- వచ్చామా.. వెళ్లిపోయామా అనే రీతిలో ఆయన తీరు
- కాటారం మండలంలో వింతగా ప్రవర్తిస్తున్న ఆ అధికారి
- పట్టించుకోవాలంటున్న స్థానిక ప్రజలు

05




# గెలుపు నీదా? నాదా?

## హైపిచ్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హీట్

- నియోజకవర్గం నిండా కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీ శ్రేణులు
- రేపు సాయంత్రంతో ముగియనున్న ప్రచార హోరు
- చివరిరోజు హోరెత్తనున్న ప్రచారం
- సర్వేలన్నీ గులాబీ పార్టీకే అనుకూలం
- 11న పోలింగ్.. ఏర్పాట్లలో నిమగ్నమైన ఎన్నికల సంఘం

02

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అధికార పార్టీ కాంగ్రెస్ సహా బీఆర్ ఎస్, బీజేపీ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఆదివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగుస్తుండటంతో నువ్వా? నేనా? అనే స్థాయిలో పార్టీల ప్రచారం ఊపందుకున్నది. ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం త్రిముఖ పోరు నడుస్తున్నది. మిగతా పార్టీల కంటే ముందుగా బీఆర్ఎస్ ముందుగానే తన అభ్యర్థిని ప్రకటించింది. బరిలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించింది. ఈయనకు ఎంఐఎం పార్టీ మద్దతు పలికింది. అలాగే బీజేపీ తరుపున 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డినే మళ్లీ తన అభ్యర్థిగా ప్రకటించింది. ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు ఎవరికి వారు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గెలుపు కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల నుంచి హేమాహేమీలైన రాష్ట్ర నేతలు గల్లీలు, బస్తీల్లో తిరుగుతున్నారు. వందల సంఖ్యల్లో పెద్ద నేతలు తమ ఇళ్ల ముందుకు వస్తుండటం చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ప్రతి ఒక్క ఓటు కోసం ఎంతో ఆరాటపడుతున్నారు. ఏ ఒక్క ఓటూ ప్రత్యర్థికి పోవద్దని భావిస్తున్నారు. ఆదివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగియడంతో ఈ రెండు రోజులు పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. 11న పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## అక్రమాల డ్యూటీ ఆఫీసర్ డిప్యూటేషన్

నివేదిక పంపాలని సబ్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు

'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

04



ఆఫీసర్ ఆన్ అక్రమాల డ్యూటీ

కాసుల కోసం జూనియర్ అసిస్టెంట్ బరితెగింపు

## పొలాల మధ్య 2 వేల నాటుకోళ్లు

- ఎగబడిన జనం.. అందినకాడికి తీసుకెళ్లిన వైనం
- ఎల్కతుర్తిలో ఘటన

04



## హిడ్మా కోసం వేట

- నివురు గప్పిన నిప్పులా దండకారణ్యం
- భద్రాద్రి, ములుగు.. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీగా బలగాలు
- అత్యాధునిక సాంకేతికత వినియోగం

05

# జూబ్లీహిల్స్  ఉప ఎన్నికలో కోగిల మహేష్ ప్రచారం



అక్షర దర్బార్/ములుగు జిల్లా ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా  రాష్ట్ర దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్ పేట్ డివిజన్ లో శనివారం ప్రచారం నిర్వహించారు డిక్లరేషన్ల పేరిట ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తద్వారా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతోపాటు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ డిక్లరేషన్లు అమలవుతాయని కోగిల మహేష్ తెలిపారు.  కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, రాష్ట్ర కార్యదర్శి జన్ను సుమన్ కుమ్మరి వెంకన్న మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుగులోతు సురేష్ నాయక్ చిరంజీవి ప్రచారం నిర్వహించారు

# బీజేపీ రాష్ట్ర ఇంచార్జిని కలిసిన రాణాప్రతాప్ రెడ్డి

## నర్సంపేటలో బీజేపీ బలోపేతంపై చర్చ



అక్షర దర్బార్ ,నర్సంపేట  : బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చంద్రశేఖర్ జీని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ బలోపేతంపై చర్చించారు. కీప్ ఇట్ అప్ యూ రాణా అంటూ చంద్రశేఖర్ జీ భుజం తట్టాడు.






# జూబ్లీహిల్స్ లో గెలుపు

# నీదా? నాదా?

- హైపీచ్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హీట్
- నియోజకవర్గం నిండా కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీ శ్రేణులే
- రేపు సాయంత్రంతో ముగియనున్న ప్రచార హోరు

- చివరిరోజు హోరెత్తనున్న ప్రచారం

- సర్వేలన్నీ గులాబీ పార్టీకే అనుకూలం
- 11న పోలింగ్.. ఏర్పాట్లలో నిమగ్నమైన ఎన్నికల సంఘం

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అధికార పార్టీ కాంగ్రెస్ సహా బీఆర్ ఎస్, బీజేపీ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఆదివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగుస్తుండటంతో నువ్వా? నేనా? అనే స్థాయిలో పార్టీల ప్రచారం ఊపందుకున్నది. ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం త్రిముఖ పోరు నడుస్తున్నది. మిగతా పార్టీల కంటే ముందుగా బీఆర్ఎస్ ముందుగానే తన అభ్యర్థిని ప్రకటించింది. బరిలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించింది. ఈయనకు ఎంఐఎం పార్టీ మద్దతు పలికింది. అలాగే బీజేపీ తరుపున 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డినే మళ్లీ తన అభ్యర్థిగా ప్రకటించింది. ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు ఎవరికి వారు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గెలుపు కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల నుంచి హేమాహేమీలైన రాష్ట్ర నేతలు గల్లీలు, బస్తీల్లో తిరుగుతున్నారు. వందల సంఖ్యల్లో పెద్ద నేతలు తమ ఇళ్ల ముందుకు వస్తుండటం చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ప్రతి ఒక్క ఓటు కోసం ఎంతో ఆరాటపడుతున్నారు. ఏ ఒక్క ఓటూ ప్రత్యర్థికి పోవద్దని భావిస్తున్నారు. ఆదివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగియడంతో ఈ రెండు రోజులు పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. 11న పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## లక్షకుపై ఓట్లు ఎవరికి వస్తే

# వారే విజేత

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎప్పుడు ఎన్నిక జరిగినా పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతు న్నది. తెలం గాణ వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ 50 శాతానికంటే తక్కువ పోలింగే నమోదైంది. దీనిలో భాగంగానే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ 50 శాతం పోలింగ్ నమోదవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంటే.. 2 లక్షల ఓట్లన్న మాట. వాటిల్లో సగం అంటే లక్ష ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలు పు ఖాయమే. ఓట్లు ఎక్కువగా చీలి అందరు అభ్య ర్థులు గట్టి పోటీ ఇస్తే 50 వేలు వచ్చినా ఆశ్చర్యం లేదు. మొత్తం మీద లక్ష ఓట్లు పొందడం ఇప్పుడు కీలకం. గత ఎన్నికల సరళి చూసినా 50 వేల ఓట్లు దాటిన అభ్యర్థులే గెలిచారు. నియోజకవర్గం ఏర్పడ్డాక తొలి ఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డికి దాదాపు 54 వేల ఓట్లు, మలి ఎన్నికలో గెలిచిన గోపీనాథ్‌కు దాదాపు 51 వేల ఓట్లే వచ్చాయి. ఆ తర్వాతి ఎన్నికల్లో ఓట్లు పెరిగే కొద్దీ మెజార్టీ పెరిగింది.  2014లో  గోపీనాథ్‌కు కేవలం 31 శాతం ఓట్లు రాగా, 2023 ఎన్నికల్లో అది దాదాపు 44 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు లక్ష ఓట్లు వస్తే వారే గెలుస్తారన్నమాట.

## - బలాబలాలు

2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ మెజారిటీ స్థానాలు గెలుచుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉన్నప్పటికీ గ్రేటర్ హైదరాబాద్ లో ఆ పార్టీ ఉనికి తక్కువ. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ రావడంతో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఒకవైపు పరోక్షంగా ఎంఐఎం మద్దతు ఉన్నప్పటికీ, ముస్లిం వర్గాలను ఆకట్టుకునేందుకు పార్టీ నేత అజారుద్దీన్ కు మంత్రి పదవి కట్టబెట్టారు. మరోవైపు రౌడీ షీటర్ నవీన్ యాదవ్ కి టికెట్  ఇస్తారా ..? అంటూ బీఆర్ ఎస్ ప్రశ్నిస్తూ ప్రచారం చేస్తున్నది. అలాగే హైడ్రా కూల్చివేతలు, ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని ప్రజలకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి వివరిస్తున్నది. బీజేపీ నేతలు కూడా తామేమీ తక్కువ కాదన్నట్లు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ ఎస్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.

## - సర్వేలు ఏం చెప్తున్నాయంటే..

' కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్', 'చాణక్య స్ట్రాటజీస్','బిలియన్ కనెక్ట్', 'కోడ్‌మో కనెక్టింగ్ డెమోక్రసీ',  ఎస్ఏఎస్ గ్రూప్ సంస్థకు చెందిన 'ఐఐటీయన్ల టీమ్', 'ఆర్ఆర్ పొలిటికల్' సర్వే, తాజాగా 'ఓటా మీడియా హౌస్', 'పీపుల్స్ ఇన్‌సైట్' సర్వేలు నిర్వహించాయి. 'కోడ్‌మో కనెక్టింగ్ డెమోక్రసీ' సంస్థ టెలిఫోనిక్ సర్వే నిర్వహించి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 42.8 శాతం మంది బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తున్నారని తేల్చింది. 'బిలియన్ కనెక్ట్' సంస్థ 50.5 శాతం మంది మైనార్టీలు బీఆర్ఎస్‌కే మద్దతు ఇచ్చినట్లు చెప్పింది. 'కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్' సంస్థ ఓటర్లు బీఆర్ఎస్‌కే మద్దతు పలికినట్లు పేర్కొన్నది. కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్' సంస్థ ఎన్నికలో బీఆర్ఎస్ గెలుస్తుందని ప్రకటించింది. ఓటా మీడియా హౌస్ సర్వేలోనూ గులాబీదే గెలుపని తేల్చింది.'పీపుల్స్ ఇన్‌సైట్' సర్వేలో 44.03%ఓటర్లు బీఆర్ ఎస్‌కే మద్దతు ఇచ్చారని పేర్కొంది. ఎస్ఏఎస్ గ్రూప్ కూడా బీఆర్ఎస్‌కే 46.5 శాతం ఓటర్లు బీఆర్ఎస్‌కే మద్దతు ఇచ్చినట్లు చెప్పింది.



# సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- ములుగు సీఐ సురేష్
- జాకారం గురుకులంలో ముగిసిన క్రీడా పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత

అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి: సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ములుగు సీఐ సురేష్ అన్నారు. జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకులంలో జరిగిన కాళేశ్వరం జోన్ స్థాయి క్రీడా పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపు లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. సీఐ సురేష్ మాట్లాడుతూ గెలుపు–ఓటములు సహజమని, ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువులోనూ ముందుకు సాగాలని సూచించారు. 935 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ క్రీడల్లో అండర్–14 విభాగంలో మంథని, అండర్–19 విభాగంలో జాకారం ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించాయి. అథ్లెటిక్స్ విభాగంలో కాసిపేట, జైపూర్ పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. విజేతలకు మెమెంటోలు అందజేయగా, డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు  వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి ప్రభాకర్ సురేష్ బాబు శ్రీను సుధాకర్ పీడీ వెంకటరెడ్డి పీఈటీ చంద్రమౌళి,యాదగిరి, ప్రసాద్, రజని, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ స్టాప్ సెక్రెటరీ యాదగిరి రామచంద్రం రజిని బ్రహ్మచారి సంపత్ ఆనంద్ మమత పుల్లయ్య దయానంద్ ముఖేష్ శ్రీనివాస్ సదయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పీఎం ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియం చేసుకోవాలి



అక్షర దర్బార్, చిట్యాల : ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు  బుర్ర వెంకటేష్ గౌడ్ కోరాడు.  శనివారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమం త్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ప్రజల కోసం తీసుకువచ్చిన ఉజ్వల యోజన పథకాన్ని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కొత్త రేషన్ కార్డు ఇంతవరకు గ్యాస్ కలెక్షన్ లేని వారు ఎవరైనా కూడా ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.

## పరకాలలో ఘనంగా సీఎం
# రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ బస్టాండ్ కూడలి వద్ద పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి బీజేపీ నేతల పరామర్శ..



అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన కూస మహిపాల్ ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందగా శనివారం ఆయన కుటుంబ సభ్యులను బీజేపీ పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయ్ చందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి జె.రాజేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, మండల కార్యదర్శి కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం



అక్షర దర్బార్, చిట్యాల : స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ అందించిన అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు గ్రహీతగా ఎంపికైన మండల కేంద్రానికి చెందిన గురుకుంట్ల కిరణ్‌ను సహచర సిబ్బంది ఘనంగా సన్మానించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిరణ్‌ను శాలువాతో సత్కరించి, పూలమాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు సామాజిక సేవా దృక్పథం కలిగిన కిరణ్‌కు అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు రావడం గర్వకారణమని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొంది మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహచర సిబ్బంది సాద స్వామి, పోతుగంటి కళ్యాణ్, జెట్టి రాజన్న, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, పాల శంకర్, ఆరెపల్లి శశికుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి
# బర్త్ డే వేడుకలు

- **అవిశ్రాంత లక్ష్య సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి**
- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**
- **ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జన్మదిన వేడుకలు**

అక్షర దర్బార్ శాయంపేట : ఎన్ని అవరోధాలు ఎదురైనా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం జడ్పిటిసి స్థాయి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించిన లక్ష్య సాదకుడు సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం సీఎం జన్మదిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఓ పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ...ఈ రాష్ట్రానికి మరో 10 ఏళ్లు సేవలందించాలని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. వేడుకలలో కాంగ్రెస్ నాయకులు చల్ల చక్రపాణి,శ్రీనివాస్ రెడ్డి,మారెపల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, రఘుపతి రెడ్డి, నిమ్మల రమేష్, మామిడిపల్లి సాంబయ్య, వీరన్న, రాజు, చిరంజీవి, పైడి, కుమారస్వామి, సామల మధుసూదన్, వరదరాజు, సుధాకర్ రెడ్డి, పత్తి శీను, సుకుమార్, సదయ్య, రవి, నాగరాజు, రమేష్, రజనీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మొగుళ్లపల్లిలో..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్, మహమ్మద్ రఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ రవీందర్ టౌన్ అధ్యక్షుడు కేతరాజు రమేష్ మంగళంపల్లి శ్రీనివాస్ ,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

### చిట్యాల లో..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన శనివారం చిట్యాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంక్షేమ పథకాలతో ప్రజల మన్నలను పొందుతున్నారని కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య కార్యదర్శి చిలుకల రాయకుమురు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ , యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, మండల ఉపాధ్యక్షులు బండి భగవాన్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,స్థానిక మాజీ ఎంపీటీసీ దొబ్బేట అనిల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నాయకులు గుర్రపు తిరుపతి గౌడ్ రత్నంకూస్ కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ , పట్టెం శంకర్, నాయకులు ఆరెపల్లి మల్లయ్య, రాజమౌళి ,గుర్రపు అశోక్, శనిగరపు మొగిలి ,బుర్ర మల్లేష్ గౌడ్, పుల్ల సమ్మయ్య, ఏ కు కిషన్ ,మొలుగూరి కుమార్ ,క్యాతంమార్కండేయ , కంచు శ్రీకాంత్, ముష్కే నాగరాజు,అల్లంరాజు , అందుగుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపురంలో..

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా నాయకులు పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మన్యం సునీల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చేయడం శివ యూత్ మండల అధ్యక్షులు చిట్టెం సాయి, నాయకులు పిల్లారి శెట్టి మురళీమోహన్, పల్నాటి ప్రకాష్ రావు,గుండుమల్ల కిరణ్, సాధన పల్లి శ్రీనివాస్,రవి పాల్గొన్నారు.





మొగుళ్లపల్లి మండలంలో..



శాయంపేట మండలంలో..



వెంకటాపురం మండలంలో..

# వైభవంగా పెద్దమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన

- భక్తిశ్రద్ధలతో హాజరైన ముదిరాజ్ కులస్తులు
- కన్నుల పండువుగా జరిగిన కార్యక్రమం

అక్షర దర్బార్, కాటారం:కాటారం మండలకేంద్రం లోని ముదిరాజ్ కాలనీలో పెద్దమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం శుభ ముహూర్తంలో అర్చకుల మంత్రోచ్చారణల నడుమ శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పెద్దమ్మతల్లి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా రంగవల్లులు, పూలతో చేసిన అందమైన మండపం, సాంప్రదాయ వాద్యాలు, మంగళహారతులు వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మలిచాయి. భజన బృందాలు భక్తి గీతాలతో కార్యక్రమానికి మరింత చైతన్యాన్ని తీసుకొచ్చాయి.ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలపు రాజబాపు మాట్లాడుతూ గ్రామస్తుల దీర్ఘకాల స్వప్నం నేడు సాకారమైందన్నారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పూర్తి అయిన తర్వాత గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరి సహకారంతో ఈ ఆలయాన్ని ఎంతో శోభాయమానంగా తీర్చిదిద్దు తామని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ముదిరాజ్ కులస్తులు జోడు శ్రీనివాస్,జియ్యరి మల్లయ్య, బల్ల సమ్మయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.







## పొలాల మధ్య
# 2 వేల నాటుకోళ్లు


- ఎగబడిన జనం.. అందినకాడికి తీసుకెళ్లిన వైనం
- ఎల్కతుర్తిలో ఘటన

అక్షరదర్బార్, భీమదేవరపల్లి: పంట క్షేత్రాల్లో వేలాదిగా నాటు కోళ్లను గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన సంఘటన శనివారం ఎల్కతుర్తిలో చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మోడల్ స్కూల్ సమీపంలో సుమారు రెండు వేల వరకు నాటు కోళ్లను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం వదిలి వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు నాటు కోళ్లను వదిలి వెళ్ళిన సంఘటన ఎల్కతుర్తి గ్రామంలో దావనంల వ్యాపించడంతో అనేకమంది గ్రామస్తులు కోళ్లను పట్టుకునేందుకు పంట పొలాల్లో పరుగులు తీశారు. కొంతమందికి ఒకటి రెండు కోళ్లు దొరకగా మరి కొంత మంది యువకులు ముందు చూపుతో ఇంటివద్ద నుండి తెచ్చుకున్న బ్యాగులో పదుల సంఖ్యలో కోళ్లను పట్టుకు వెళ్లారు. ఏది ఏమైనా ఎలుకతుర్తి గ్రామం మొత్తం నాటుకోడి కూర పులుసుతో గుమగుమ లాడుతున్నాయి. కాగా నాటు కోళ్లకు వైరస్ సోకడంతో గుర్తు తెలియని వ్యక్తులు కోళ్లను వదిలి వెళ్లారని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.

# అక్రమాల డ్యూటీ ఆఫీసర్ డిప్యూటేషన్

- నివేదిక పంపాలని సబ్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు
- 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి సబ్– రిజిస్ట్రార్ కిషన్‌నాయక్ సెలవుల్లో ఉండగా జూనియర్ అసిస్టెంట్ కపిల్ అక్రమంగా 21 రిజిస్ట్రేషన్లు చేసిన ఉదంతంపై గురువారం అక్షర దర్బార్ పత్రికలో ఆఫీసర్ ఆన్ అక్రమాల డ్యూటీ అన్న శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం రిజిస్ట్రేషన్ శాఖలో కలకలం రేపింది. స్పందించిన రిజిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారులు జూనియర్ అసిస్టెంట్ కపిల్ ను జనగామ జిల్లా కొడకండ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి డిప్యూటేషన్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 1, 3, 4న బీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజర్వేషన్లు, జూనియర్ అసిస్టెంట్ కపిల్ చేసిన ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల గ్రామానికి చెందిన 15 ప్లాట్లు, ఆరు ఇండ్ల రిజర్వేషన్లపై విచారణ జరిపి సమగ్ర నివేదిక పంపాలని సబ్‌రిజిస్ట్రార్ కిషన్‌నాయక్‌ను ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే జూనియర్ అసిస్టెంట్ కపిల్ 21 రిజర్వేషన్లు అక్రమంగా చేసినట్లు తేలినప్పటికీ సస్పెన్షన్ వంటి చర్య తీసుకోకుండా శాఖ ఉన్నతాధికారులు కేవలం డిప్యూటేషన్ నిర్ణయం తీసుకోవటం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. డాక్యుమెంట్లను పరిశీలిస్తే 21 రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగినట్లు స్పష్టం అవుతున్న దృష్ట్యా జూనియర్ అసిస్టెంట్ పై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు వెనుకాడుతుండటం చర్చనీయాంశమైంది.



# చలి పంజా

అక్షర దర్బార్, శాయంపేట : మండల పరిధిలో చలి పంజా విసురుతోంది. చలి తీవ్రత మొదలైంది. ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, ప్రస్తుతం మరింత గా పడిపోయాయి. ఇకపై టెంపరేచర్ మరింత తగ్గే అవకాశాలున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో అత్యవస రం అయితేనే బయటకు వెళ్లాలని.. ఉన్ని దుస్తులు ధరించాలని, పిల్లలు, వృద్ధులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## విలువల గురించి మాట్లాడే
# నైతికత రేవంత్ కు లేదు

- పీజేఆర్ కుమారుడికి ఎందుకు టికెట్ ఇవ్వలేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

అక్షరదర్బార్, హైదరాబాద్: పీ. జనార్దన్ రెడ్డి (పీజేఆర్) కొడుకు విష్ణువర్ధన్‌రెడ్డికి సీటు ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి నైతిక విలువల గురించి మాట్లాడే అర్హత లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ ఎస్ హయాంలో కట్టిన భవనాల్లోనే కాంగ్రెస్ పాలన సాగుతుందని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాకే వృద్ధి రేటు పడిపోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌కు పరిపాలన చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు ఉండటం రేవంత్‌కు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు. అందుకే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోకి వెళ్లి కూర్చుంటున్నారని పేర్కొన్నరాఉ. రెండేళ్లలో ఏం చేశారో రేవంత్ నిన్న చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. సీఎం రేవంత్ ఢిల్లీ పోతే ఎవర్ని కలిసేది.. ఎవరి కారులో తిరిగేది బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు.







# హిడ్మా కోసం వేట

- నివురుగప్పిన నిప్పులా దండకారణ్యం
- భద్రాద్రి, ములుగు.. ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో భారీగా బలగాలు
- అత్యాధునిక సాంకేతికత వినియోగం

అక్షరదర్బార్, హైదరాబాద్: మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ నేత మాడ్వి హిడ్మా అలియాస్ సంతోష్ కోసం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో పోలీసులు, భద్రతా బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. హిడ్మాతో పాటు కమాండ్‌లోని పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) బెటాలియన్ నెంబర్– 1 ఏరివేతే లక్ష్యంగా కూంబింగ్ ఆపరేషన్లు చేస్తున్నాయి. భద్రాద్రి– కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లోని దట్టమైన అడవులు, కర్రెగుట్టల ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్, కోబ్రా కమాండోలు, తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గఢ్ బస్తర్ ఫైటర్స్ జల్లెడ పడుతున్నాయి. హిడ్మా గతంలో జరిగిన అనేక విధ్వంసాలకు సూత్రధారుడు. 2010లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతిచెందిన తడ్‌మెట్ల దాడి, 2013 నాటి జీరామ్ ఘాటీ మారణకాండ, 2021లో 22 మంది జవాన్లు మరణించిన



బీజాపూర్ తర్రేం దాడి వంటి మొత్తం 26 దాడుల్లో హిడ్మా కీలక నిందితుడిగా ఉన్నాడని పోలీసులు చెబుతున్నారు. ఈ అగ్రనేత తలపై ప్రస్తుతం భారీ రివార్డు కూడా ఉంది.

### - చాకచక్యంగా తప్పించుకుంటున్నాడు..

భద్రతా బలగాలు వల పన్నిన ప్రతిసారి హిడ్మా చాకచక్యంగా తప్పించుకుంటున్నాడు. హిడ్మాకు దండకారణ్య భౌగోళిక పరిస్థితులపై, గెరిల్లా యుద్ధ తంత్రంలో పట్టు ఉన్నందువల్లే అది సాధ్యమవుతుందని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు హిడ్మా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమవుతున్నట్లు నిఘావర్గాల నుంచి ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, హిడ్మాను పట్టుకునేందుకు లేదా లొంగిపోయేలా చేసేందుకు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు తమ వ్యూహాలను మరింత పదును పెడుతున్నాయి. కేంద్రం నిర్దేశించిన 2026 మార్చి నాటికి దేశం నుంచి ఎడమపక్ష తీవ్రవాదాన్ని  అంతం చేయాలనే లక్ష్యంలో భాగంగానే ఈ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి.

### - అత్యాధునిక సాంకేతికత వినియోగం

అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు బీజాపూర్ జిల్లాలో ఒక హెలికాప్టర్‌ను స్టాండ్‌బై మోడ్‌లో ఉంచారు. చివరిసారి తప్పించుకున్న హిడ్మాతో సహా అగ్రశ్రేణి నాయకులు ఉన్న ప్రాంతాల వైపుగా భద్రతా బలగాలు కదులుతున్నట్లుగా సమాచారం. అబూజ్‌మడ్ సరిహద్దు అడవుల్లో సవాల్‌తో కూడుకున్న ఈ ఆపరేషన్‌లో హిడ్మా రహస్య స్థావరాలు గుర్తించేందుకు డీఆర్‌జీ, కేంద్ర బలగాలు మావోయిస్టు పట్టున్న గ్రామాల సాంకేతిక మ్యాపింగ్, థర్మల్ ఇమేజింగ్, డ్రోన్ల ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగిస్తున్నాయి. ప్రధానంగా దక్షిణ బస్తర్ పరిధిలోని బీజాపూర్, దంతెవాడ, సుక్మా జిల్లాల్లో ఈ ఆపరేషన్ మొదలుపెట్టారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని గుడ్డేలుగులపల్లి గ్రామానికి చెందిన చెల్పూరి అశోక్–మంజుల కుమారుడు చెల్పూరి గణేష్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా ఆయన కుటుంబాన్ని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్ పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్, గ్రామ అధ్యక్షులు జంగిలి నగేష్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి జంగిలి రవి, బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, మాజీ సర్పంచ్ ఎర్ర ఆదిరెడ్డి, నాయకులు శంకేసి రమేష్, కానుగుల కుమారస్వామి, శంకేసి రాజుకుమార్, బండారి ప్రకాష్, జంగిలి రమేష్, సుధాకర్, నర్సయ్య పాల్గొన్నారు.

# హిట్లర్ ఆఫీసర్..!

- కాటారంలో ఓ మండల స్థాయి అధికారి ఇష్టారాజ్యం
- పాలన గాలికి వదిలేసిన వైనం
- వచ్చామా.. వెళ్లిపోయామా అనే రీతిలో ఆయన తీరు
- కాటారం మండలంలో వింతగా ప్రవర్తిస్తున్న ఆ అధికారి
- పట్టించుకోవాలంటున్న స్థానిక ప్రజలు



అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో అతిప్రధానమైన శాఖలో ఉన్నతాధికరిగా విధులు నిర్వర్తిస్తున్న ఓ అధికారి హిట్లర్ లా వ్యవహరిస్తున్నాడు. ప్రజా పాలనను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాడు. నేను చెప్పిందే వేదమంటూ ఈ ప్రాంతంలో ఈ ఉద్యోగమే ఇష్టం లేదంటూ మండలంలో రాజ్యమేలుతున్నాడు. వెరసి మండలంలో ప్రజా పాలన మరుగున పడుతుండగా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ఆ అధికారిదే రాజ్యం అవుతున్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో ఆ అధికారిది ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుండగా కింది స్థాయి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా సమాచారం.అంతే కాకుండా వివిధ సమస్యల కోసం కార్యాలయానికి వచ్చే బాధిత ప్రజలపై దురుసుగా వ్యవహరిస్తూ హిట్లర్ పోకడకు పోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ ఆఫీస్ కు వెళ్లాలంటేనే వామ్మో ఆ ఆఫీసరా అంటూ ప్రజలు జంకుతున్న పరిస్థితులు కాటారం మండలంలో నెలకొంటున్నాయి.

### - వచ్చామా.. వెళ్లిపోయామా..!

విధుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న ఆ అధికారి వచ్చామా.. వెళ్లిపోయామా అనే రీతిలో తూ తూ మంత్రంగా తన డ్యూటీ చేస్తున్నాడట.సమయపాలన పాటించకపోవడం తన డిక్షనరీలో లేదని నేనొచ్చినప్పుడే ఆఫీస్ టైం అన్నట్లుగా అజమాయిషీ చలాయించడం ఆ మండల బాస్ కే చెల్లుబాటు అవుతుందంట. అలాగే తన నివాసానికి ఈ ఉద్యోగానికి చాలా దూరభారమని భావించిన ఆ అధికారి అయిష్టంగా తన ఉద్యోగం బాధ్యతలు నిర్వారస్తున్నాడట. అలా చేస్తే ఇక్కడి నుండి ఎక్కడికైనా బదిలీ చేస్తారని ఎక్కడైనా విధులు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఇక్కడ మాత్రం విధులు నిర్వర్తించలేనని బాహాటంగానే తోటి అధికారులతో చర్చిస్తున్నాడట. దీంతో ఆయనగారి స్వలాభ ఆలోచన విధానం వల్ల మండల పాలన కుంటుపడుతుండగా ఏమైనా ఐ డోంట్ కేర్ అంటూ పట్టించుకోకపోవడం ఆయన గారికే చెల్లుతున్నదని తోటి సిబ్బందే పెదవి విరుస్తుండడం గమనార్హం.

### - చేయి తడపనిదే.. ఫైలు కదలదట..?

నిజాయితీ అధికారిగా పైకి కలరిచ్చే ఈ అధికారికి వసూళ్లలోనూ సెపరేట్ స్టైల్ ఉందని తెలుస్తోంది. తన డిపార్ట్మెంట్‌లో పనిచేసే కింది స్థాయి సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తేడా వస్తే వారి నుండి డబ్బులు వసూళ్లు చేయడంలోనూ ఆ సార్ మంచి దిట్టేనట. ఈ క్రమంలోనే కింది స్థాయి ఉద్యోగుల జీతాలు చేయడంలోనూ, అభివృద్ధి పనుల కమీషన్లలోనూ, లాంగ్ లీవ్ పెట్టే ఉద్యోగులనుండీ అన్ అఫీషియల్ గా డబ్బులు ముక్కు పిండి వసూలు చేసే టాలెంట్ సైతం ఆ సార్ గారి సొంతమట.ఇలా ఇటీవల కాలంలో విచ్చలవిడిగా చేతివాటం ఆ అధికారి ప్రదర్శిస్తుండగా చూస్తూ ఊరుకోవడం జిల్లా అధికారుల వంతైందని పలువురు పలు రకాలుగా మాట్లాడుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారి ఆ అధికారి పై తగు చర్యలు తీసుకుని మండలంలోని పాలన గాడిన పడేలా చొరవ తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915